నృసింహాష్టకం

- భావార్థముతో -

శ్రీరస్తు

శుభమస్తు



అవిఘ్నమస్తు

సేకరణ: కిరణ్ టైప్ ఇనిస్టిట్యూట్, 41-1/8-13A.,
గౌతమీనగర్, 3వ లైను, కృష్ణలంక, విజయవాడ-520 013.
https://madhirafamily.wordpress.com/

కిరణ్ టైప్ ఇన్‌స్టిట్యూట్

Kiron Type Institute

శ్రీ నృసింహాష్టకం - భావార్థముతో -

01. శ్రీమదకలంక పరిపూర్ణ శశికోటి
శ్రీధర మనోహర సటాపటల కాంత।
పాలయ కృపాలయ భవాంబుధి నిమగ్నం
దైత్యవరకాల నరసింహ నరసింహ॥

ఐశ్వర్య ప్రదాయినియైన లక్ష్మీ దేవికి నాధుడవై, క్రూర రాక్షసుడైన హిరణ్య కశిపునకు మృత్యువువైన ఓ నారసింహా, జనన మరణమనే సంసార సాగరములో మునిగి పోతున్న నన్ను, దయా సముద్రుడవై కరుణించి రక్షించ వలసినదిగా ప్రార్థిస్తున్నాను.

- - - === - - -

02. పాదకమలావనత పాతకి జనానాం
పాతక దవానల పతత్రి వరకేతో।
భావన పరాయణ భవార్తిహరయా మాం
పాహి కృపయైవ నరసింహ నరసింహ॥

నిన్ను శరణు వేడిన భక్తుల యొక్క పాపములను దావానలమువలె దగ్ధము చేసి, గరుడ ధ్వజుడవై, సృష్టికర్తవు, స్థితికారుడవైన ఓ దేవా, ఈ సంసార చక్ర చట్రమునుండి తప్పించగల నీ దయా వర్షమును నాపై కురిపించి రక్షించవలసినదిగా ప్రార్థిస్తున్నాను.

- - - === - - -

03. తుంగ నఖ పంక్తి ద లితాసుర వరాసృక్
పంక నవకుంకుమ విపంకిల మహోరః।
పండిత నిధాన కమలాలయ నమస్తే
పంకజనిషణ్ణ నరసింహ నరసింహ॥

స్వామీ నృసింహా! తీక్షణముగా పెద్దవిగా పెరిగిన నీ నఖములు, హిరణ్యకశిపుని చీల్చి చెండాడినవి. అతని శరీరమునుండి పెల్లుబికిన రక్తము నీ వక్షస్థలముపై పడి కుంకుమ అద్దినట్లుగా కనిపించుచున్నది. లక్ష్మీదేవితో సహా ఇతర గుణవంతులందరికి నీవు ఆశ్రయమవు. పద్మములో స్థితుడై నీకు నమస్కృతులను అర్పించు చున్నాను.

--- === ---

04. మౌలిషు విభూషణ మివామర వరాణాం
యోగిహృదయేషు చ శిరస్సు నిగమానామ్।
రాజదరవింద రుచిరం పదయుగం తే
దేహి మమ మూర్ధ్ని నరసింహ నరసింహ॥

ఇతర దేవతల అందరి కిరీటముల పైన, యోగుల హృదయములలోనూ, వేదములపైన ఉంచబడిన నీ పాదములు మణుల వలె జాజ్వాల్యమానముగా ప్రకాశించు చున్నవి. ఆ పవిత్ర పాదములను నా శిరస్సుపై కూడా ఉంచి నన్ను కరుణించుము.

--- === ---

05. వారిజవిలోచన మదంతిమ దశాయాం
క్లేశ వివశీకృత సమస్త కరణాయామ్।

ఏహి రమయా సహ శరణ్య విహగానాం
నాథమధిరుహ్య నరసింహ నరసింహ॥

పద్మములవంటి నేత్రములు కలిగిన ఓ నారసింహా! నా ఇంద్రియములన్నీ క్షీణ దశకు చేరుకుని, నా యీ దేహమును విడిపెట్టు కాలములో, నీ దేవేరియైన లక్ష్మీ దేవితో సహా, పక్షిరాజైన గరుడునిపై విరాజమానుడవై నాకు దయచేసి దర్శన మిమ్ము.

- - - === - - -

06. హాటక కిరీట వరహార వనమాలా
ధారరశనా మకరకుండల మణీంద్రైః।
భూషితమశేష నిలయం తవ వపుర్మే
చేతసి చకాస్తు నరసింహ నరసింహ॥

పారదర్శకమై, పవిత్రమై ప్రతివారు అంతిమముగా చేరవలసిన నీ రూపము, మణిమాణిక్యములతో ప్రకాశించుచున్న కిరీటముతో, గళమున మెరయుచున్న వనమాలతో, మెరయుచున్న కర్ణాభరణములతో, శరీరముపై మెరయుచున్న అనేక రత్నములతో భయంకరమైన నాలుకతో ఉన్నది.

- - - === - - -

07. ఇందు రవి పావక విలోచన రమాయాః
మందిర మహాభుజ లసద్వర రథాంగ।
సుందర చిరాయ రమతాం త్వయి మనో మే
నందిత సురేశ నరసింహ నరసింహ॥

సుందర స్వరూపుడవైన ఓ స్వామీ, నా మనసు సదా నీయందే పరిభ్రమించుగాక. సూర్య చంద్ర అగ్నులు నీ నేత్రములు. మెరయుచున్న చక్రము నీ హస్తమునందు శోభించుచున్నది. లక్ష్మీ మనోహరుడవైన నీవు ఇంద్రాది దేవతలచే స్తుతించబడు తున్నావు.

- - - === - - -

08. మాధవ ముకుంద మధుసూదన మురారే
వామన నృసింహ శరణం భవ నతానామ్।
కామద ఘృణిన్ నిఖిలకారణ నయేయం
కాలమ మరేశ నరసింహ నరసింహ॥

మాధవా! ముకుందా! మధుసూదన! మురారీ! వామన! నృసింహా! నామములతో స్తుతించబడుతున్న, దేవాధి దేవుడవైన ఓ స్వామీ! నా జీవితమంతా నీ పవిత్ర నామములను స్మరిస్తూ ఉండేలాగా వరమును ప్రసాదించు.

- - - === - - -

09. అష్టకమిదం సకల పాతక భయఘ్నం
కామదం అశేష దురితామయ రిపుఘ్నమ్।
యః పఠతి సంతత మశేష నిలయం తే
గచ్ఛతి పదం స నరసింహ నరసింహ॥

స్వామీ! అత్యంత ప్రతిభావంతమైన ఈ అష్టకమును నిత్యం పఠించిన వారికి, సకల పాపములనుండి విముక్తిని, శత్రు నిర్మూలనమును, సకల వ్యాధుల నివారణను, అంత్యమున ఆదిశేషునిపై పవళించి ఉన్న నీ సాయుజ్యమును అనుగ్రహించుము.

- - - === - - -

- - ఇతి “ శ్రీ నృసింహాష్టకం ” సంపూర్ణమ్ - -

కిరణ్ టైప్ ఇన్‌స్టిట్యూట్



